# ప్రజాజ్యోతి
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 24 | మే | 2024 | పేజిలు : 4


## బీఎస్సీ నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

జారిపడిందని చెబుతున్న కళాశాల యాజమాన్యం..

విచారణ చేపట్టామంటున్న పోలీసులు..



2లో






2లో

## పాపం పండింది...

# అవినీతి జలగ దొరికింది...

- ఏసీబీకి చిక్కిన చర్ల డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు
- 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం..
- గతంలో లంచం తీసుకుంటూ దొరికిన వక్రబుద్ధి మారలేదు
- చర్చనీయాంశమైన ప్రజాజ్యోతి కథనాలు..
- సమాచారం ఇస్తే చాలు అక్రమార్కుల పని పడతాం..
- ఏసీబీ డీఎస్పీ వై. రమేష్

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

అవినీతి అధికారుల పాపం పండుతుంది.. ప్రజలను లంచాల రూపంలో రక్తం పీలుస్తున్న జలగల పై అవినీతి నిరోధక శాఖ అధికారులు డేగ కన్ను వేశారు. ఒక్కమే నెలలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటివరకు నాలుగు ఏసీబీ కేసులు నమోదు అయ్యాయంటే ప్రభుత్వ శాఖల్లో ఎంతమంది లంచ అవతారాలు ప్రజలను పీడిస్తున్నారో అర్థమవుతుంది. ప్రభుత్వం ఇస్తున్న జీతభత్యాలు, అలవెన్స్‌లు చాలక అవినీతి సొమ్ముకు అలవాటు పడి ప్రజలను పీడిస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఏసీబీ అధికారులకు అవినీతి తిమింగలం చిక్కింది.

## గుడుంబా స్థావరాల పై
# ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు

**బూర్గంపహాడ్, మే 23, ప్రజాజ్యోతి:**



మండల పరిధిలోని దోమల వాగు, గోదావరి పరిసర ప్రాంతాల్లో నిషేధిత గుడుంబా తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన గుడుంబా స్థావరాలపై భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా బేగం ఆదేశాల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ డిటిఎఫ్ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. భద్రాచలం ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడులలో సుమారు 400 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా, గుడుంబా తయారీకి ఉపయోగించే సామాగ్రి దొరికినట్లు అధికారులు వెల్లడించారు. గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని, డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా నిషేధిత గుడుంబా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, గుడుంబా తయారీ అమ్మకాలు జరిగితే సమాచారం అధికారులకు ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని వారు తెలిపారు. ఈ దాడులలో భద్రాచలం ఎక్సైజ్ కానిస్టేబుల్ లు వీరబాబు, బాబు డ్రైవర్ వెంకట్ కొత్తగూడెం డిటిఎఫ్ ప్రత్యేక అధికారి గౌతమ్ వారి సిబ్బంది, పాల్వంచ ఎక్సైజ్ ఎస్ఐ వారి సిబ్బంది వారితో పాటు నూతన ట్రైనింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి టీజేఎస్ మద్దతు



**టేకులపల్లి, మే23, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న ఖమ్మం- వరంగల్- నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తెలంగాణ జన సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆశయాలతో తెచ్చుకున్న తెలంగాణ ప్రజల ఆశలన్నిటిని తుంగల తొక్కి కేవలం కేసీఆర్ కుటుంబ సంపాదనకు అధికారం పరిమితమైందని ఆరోపించారు. అన్ని రంగాలలో విఫలమైన బిఆర్ఎస్ పార్టీని నిలదీయుటకు మల్లన్న ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ప్రజల పక్షాన నిలబడి కష్టపడ్డడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి, ప్రమాదంగా మారిన బీజేపీ తన ఇస్తానుసారంగా వివరిస్తుందని విమర్శించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం పాత్రలేని, మనువాద బావ జాల పార్టీని దరిదాపులోకి కాకుండా మేధావులైన విద్యావంతులు ఆలోచించి శాసన మండలిలో ప్రజల సమస్యల కోసం కొట్లాడే వారికి పట్టం కట్టాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవనాదం, జిల్లా ఉపాధ్యక్షులు టీ. మాన్సింగ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఎస్ కె యాకూబ్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవా నాయక్, మండల కార్యదర్శిబుర్ర ధర్మయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి గెలుపుకై ముమ్మర ప్రచారం



**టేకులపల్లి, మే 23, ప్రజాజ్యోతి:**

నల్లగొండ- ఖమ్మం- వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గురువారం బిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అయినా రాకేష్ రెడ్డిని గెలిపించాలని, ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, నాయకులు మాలోత్ ఫుల్సింగ్, భూక్య రాజా, బోడ ప్రసాద్, బికుయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాపం పండింది.. అవినీతి జలగ దొరికింది..





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 23, ప్రజాజ్యోతి:**

మూడు ఎకరాల భూమికి కె ఫామ్ కింద పట్టాదారు పాస్ పుస్తకాలు చేసేందుకు రూ. 50వేలు లంచం అడిగి రూ. 20 వేలు అడ్వాన్స్ గా తీసుకుంటూ చర్ల డిప్యూటీ తహసిల్దార్ బిర్నవల్లి భరణిబాబు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దండుపేట గ్రామానికి చెందిన కర్ల రాంబాబు అనే రైతు తనకున్న మూడు ఎకరాల భూమికి కె ఫామ్ కింద పట్టాదారు పాస్ పుస్తకాలు చేసేందుకు డిప్యూటీ తహసిల్దార్ బిర్నవల్లి భరణి బాబును కలిశారు. అందుకుగాను ఆయన గతంలో భూమి కొనుగోలు చేసిన వ్యక్తులు రెండు లక్షల రూపాయలు ఇచ్చారని, రూ. 50వేలు అదనంగా ఇస్తే మీ పట్టాదారు పాస్ పుస్తకాలు చేసేందుకు సహకరిస్తానన్నారు. ఆ మాటతో విసిగిపోయిన రైతు రాంబాబు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో గురువారం మధ్యాహ్నం రూ. 20 వేలు అడ్వాన్సుగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా డీటీ భరణిబాబును పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ విలేకరులతో మాట్లాడుతూ పట్టాదారు పాసుబుక్ ల విషయంలో రైతును భరణి బాబు వేధించినట్లు, డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని, రైతు రాంబాబు నుంచి 20వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు.

ఇదే డిటి భరణిబాబు గతంలోనూ బూర్గం పాడులో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇసుకను అక్రమ తరలింపులో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డా రన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే సమాచారం ఇస్తే చాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు ఏసీబీ అధికారులకు పట్టు పడడంతో అక్రమ ఇసుక వ్యవహారం, అక్రమా అధికారులకు చర్ల అడ్డాగా మారిందన్న ప్రజాజ్యోతి వరుస కథనాలు జిల్లా వ్యాప్తంగా చర్చనియంగా మారాయి. ఏసీబీ అధికారులు దృష్టి సారిస్తే మరి కొంతమంది అవినీతిలో పడి లేచిన కెరటాలు దొరికే అవకాశం ఉంది.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

**భద్రాచలం, మే 23, ప్రజాజ్యోతి**

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం తెల్లవారుజామున హాస్టల్ వసతి గృహంలో తీవ్రమైన గాయాలతో అపస్మార్కస్థితి పడి ఉండడం గమనించిన కాలేజ్ యాజమాన్యం హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం వరకు మృతుతో పోరాడిన విద్యార్థిని కారుణ్య ఏడు గంటల ప్రాంతంలో మరణించిందని వైద్యులు నిర్ధారణ చేశారు. అయితే కారుణ్యది హత్య.! ఆత్మహత్య.? అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. విద్యార్థిని కళాశాల వసతి గృహంలో ఉండడం ఒంటి పై తీవ్ర గాయాలు ఉండడంతో ఎవరైనా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారా.? లేక దాడికి పాల్పడ్డార అనేది పోలీసు విచారణలో తెలియనుంది. కారుణ్య కుటుంబ సభ్యులు ఈ విషయం తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలిపిస్తున్నారు. దళిత విద్యార్థికి న్యాయం చేయాలని, కారుణ్య మరణానికి కారణమైన వ్యక్తులను తీవ్రంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# పర్యావరణంపై అవగాహన

**ఇల్లందు, మే 23, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో జియం కార్యాలయంలో గురువారం తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజినల్ ఆఫీస్ కొత్తగూడెం ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిషన్ లైఫ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ వాతావరణ మార్పులతో కలిగే వినాశనకరమైన పర్యావసానాల నుంచి భూగ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో అంతర్జాతీయ కార్యాచరణకు శ్రీకారం చుట్టి పర్యావరణ పరిరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చే దిశగా ప్రధాని నరేంద్రమోదీ మిషన్ లైఫ్ ను ప్రారంభించారని తెలిపారు. వాతావరణ మార్పులతో ప్రతిచోటా సమస్యలు ఎదురవుతున్నాయనన్నారు. హిమానీనదాలు కరిగిపోతున్నాయని, నదులు ఎండిపోతున్నాయని తెలిపారు. వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో మిషన్ లైఫ్ సహాయం చేస్తుందని తెలిపారు. వాతావరణ మార్పు కేవలం విధాన – సంబంధిత సమస్య అని ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ సంస్థలు దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటాయని అందరిలోనూ ఒక అవగాహన ఉందన్నారు. ఇప్పుడు ప్రజలు వాతావరణ మార్పుల ప్రభావాలను అనుభవిస్తున్నారన్నారు. జీవనశైలిలో కొన్ని మార్పులు తీసుకొస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని వారు తెలిపారు. పర్యావరణహిత జీవన శైలిలో భాగంగా ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతగా పర్యావరణ అనుకూల విధానాలను అనుసరించాలన్నారు. అనంతరం ఉద్యోగులందరూ లైఫ్ స్టైల్ ఎన్విరాన్మెంట్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జి. వి మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 23, ప్రజాజ్యోతి:**

గురువారం సుజాతనగర్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించి, తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం యొక్క నిర్ణీత తేమశాతం (17% ) వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పానులతో కప్పి ఉంచాలని మరియు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం అధికంగా ఉన్నందువలన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాధ్ బాబు , జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి , జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉపాధికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నదే - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**పాల్వంచ, మే 23, ప్రజాజ్యోతి:** తెలంగాణా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు గత 10 సంవత్సరాల నుండి ఉపాధి అవకాశాలు లేక దుర్భరమైన జీవితం సాగిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారంకై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, వారికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నదేనని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు గురువారం పాల్వంచ మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, ఎన్నికల ప్రచారం గావించారు. మండలంలోని జగన్నాధపురం, నాగారం కాలనీ, రంగాపురం ప్రాంతాల్లో మల్లన్నకు ఓటు వేయాలని కొత్వాల అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. ప్రజాసమస్యలపై పోరాడేతత్వం మల్లన్నదని, ఆయనను శాసనమండలికి పంపితే సమస్యలు పరిష్కారమవుతాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సీనియర్ అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ జడ్పీటీసీ మాలోత్ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు బాదర్ల జోషి, పెండి రామిరెడ్డి, ధర్మసోత్ రామదాసు (సిపిఐ), ధర్మసోత్ రాములు, ధర్మసోత్ సేవ్యా, కుమార్, దేవా, నరేష్, దంతోజు కామాచారి, తౌడోజు బ్రహ్మచారి, రిటైర్డ్ టీచర్ ఖాన్ పాల్గొన్నారు.

# ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను చట్టసభకు పంపుదాం

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**





**పాల్వంచ, మే 23, ప్రజాజ్యోతి:** ప్రజావ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని, ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుం దని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు డు నూకల రంగారావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ మేరకు వారు మాట్లాడు తూ.. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్థితిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్య మని, గెలిచిన తర్వాత మొఖం చాటేసే వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూ నిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. మధ్యలో కాడి వదిలేసిన బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డు పాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె లాల్ పాషా, జకరయ్య, కాంగ్రెస్ నాయకులు కొమ్మురిరాజు విజయ, రాంబాబు, భార్గవి, సూరి పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ప్రశ్నించే గొంతుక మల్లన్న**
**మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి**

**కొత్తగూడెం, మే 23, ప్రజాజ్యోతి:** ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నిక లో సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరి చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అలియాస్ (చింతపండు నవీన్) పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలలో 5 హామీలను ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, మిగిలిన రైతులకు రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు చెల్లిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారనీ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్స రాలు అధికారంలో ఉండి నిరుద్యో గులకు, ఉద్యోగులకు చేసింది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి తీన్మార్ మల్లన్న కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలను ప్రశ్నిస్తూ ఉంటే తనపై 56 కేసులు పెట్టి జైలలో నిర్బంధించిన నిరంకుశ ప్రభుత్వం.. అదేవిధంగా బిజెపి పార్టీ వైఖరి కూడా నిరుద్యో గుల, ఉద్యోగుల కష్టాలను పట్టించు కోలే దని ఇప్పుడు ఓట్లు అడగడానికి రెండు పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్ల అడగడానికి సిద్ధమయ్యారని, మూడు జిల్లాల పట్టభద్రుడు ఈ పార్టీలకు తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరమైన ప్రజా పాలన కొనసాగిస్తుందని , ఎమ్మెల్సీ ఎన్నిక లలో కూడా పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించా లని పట్టభద్రులను అభ్యర్థించారు. సమావేశం లో కో కన్వీనర్ వెంకట స్వామి, చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, నాగసీతారాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, ఐఎన్టీ యూసీ నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్, టీజేఎస్ శివప్రసాద్, కోనేరు సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పనులు సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 23 ప్రజా జ్యోతి**

ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో డిఎంఎఫ్టి (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ట్రస్ట్) ద్వారా చేపడుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో డి ఎం ఎఫ్ టి ద్వారా పనులు చేపడుతున్న ఏజెన్సీలన్నీ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం లోగా జిల్లాలో డిఎంఎఫ్టి ద్వారా చేపడుతున్న పనుల పురోగతి మొదలు పెట్టని పనులు, పురోగతిలో ఉన్న పనులు, పూర్తి అయిన పనులకు సంబంధించి పూర్తి వివరాలు నివేది కలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే పూర్తి అయిన పనులు అన్నిటికీ క్వాలిటీ కంట్రోల్ నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ విద్యా చందన, పంచాయతీ రాజ్ ఈ ఈ, ఆర్ అండ్ బి ఈ ఈ, మిషన్ భగీరథ ఈ ఈ, మున్సిపల్ కమిషనర్లు, మరియు డిఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**బూర్గంపహాడ్, మే 23, ప్రజాజ్యోతి**

బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకువిస్తృతంగా ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల ప్రచారం వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మద్దతుగా ప్రచారం ఈ నెల 27న జరిగే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోబ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 3 లో ఉన్నబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని కోరుతూ ఐటిసి ఎంప్లాయిస్ కాలనీ లోఉన్న పలువురు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వహన అధ్యక్షులు జలగం జగదీష్ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు మండల నాయకులు, చుక్కపల్లి బాలాజీ బిట్ర సాయిబాబా కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పంగి సురేష్ అరుణ్ ప్రసాద్ దాసరి మోహన్ రావు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరం.. ఆదివాసుల గ్రామాలు

**చర్ల, మే 23, ప్రజాజ్యోతి:**

చర్ల మండలంలో క్రాంతి పురం, రాజయ్య నగర్ వలస ఆదివాసి గ్రామాలను ,చర్ల మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ సందర్శించి మాట్లాడుతూ చర్ల మండలం లో ఉన్న వలస ఆదివాసుల బ్రతుకులు ప్రభుత్వాలు మారిన , వాళ్ల బతుకులు మారలేదని, ఆదివాసుల జీవనశైలిలో ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. ప్రభుత్వాలు, అధికారులు, చిన్నచూపు చూడటం వల్లన వలస ఆదివాసులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అని తెలిపారు. వలస ఆదివాసి గ్రామాలను తక్షణమే రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, వలస ఆదివాసులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఎన్నంటి ఉంటుందని అన్నారు. కనీస సౌకర్యాలైన కరెంటు సౌకర్యం,రేషన్ కార్డులు, ఇంటి పన్నులు, అంగన్వా డికేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు, నాణ్యమైన విద్యాను అందించాలని, వలస ఆదివాసుల పిల్లలకు వెంటనే ఆదాయం ,కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని, చర్ల మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నం మోహన్ రావు, పవన్, భాను ప్రకాష్, దూలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి...

### ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు



**మణుగూరు రూరల్, మే 23, ప్రజాజ్యోతి:**

ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని బిగెలిపించాలని పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, జడ్పిటిసి పోస్టల్ నరసింహారావు సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ గ్రామం లోని పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారాన్ని నిర్వహించి, పట్టభద్రుడు ఓటర్లను కలిసారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన విద్యావం తుడు సమాజసేవకుడు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డిని బివరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుకుటుంబంలో పుట్టి బిట్స్ పిలానీలో గోల్డ్‌మెడల్ సాధించి అమెరికా అవకాశం వదులుకొని సమాజం కోసమే రాకేశ్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. వరంగల్‌లో వరదలు వచ్చిన సమయంలో ప్రజలకు బాసటగా నిలిచారని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్యతగా ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

## గోల్డ్ మెడలిస్ట్ కావాలా.. గోల్ మాల్ మల్లన్న కావాలా..

ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన అభ్యర్థికి ప్రాధాన్యత నిచ్చి ఎన్నుకోవాలని ఈ సందర్భంగా పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో.. మణుగూరు రైతు సంఘం మండల అధ్యక్షులు రామసహాయం వెంకటరెడ్డి, సమితి సింగారం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంభంపాటి శ్రీను, సమితి సింగారం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు వీరపనేని చెన్నకేశవులు, బర్మావత్ నరసింహారావు, గాజుల నరేష్, గంజి నరేందర్, సూత్రపు నాగభూషణం, సానికొమ్ము అనంతరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రచారం



**టేకులపల్లి, మే 23, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం గురువారం మండలంలోని బేతంపూడి, బేతంపూడి స్టేజి, నర్సాయిగూడెం, టేకులపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అని, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇది గణేష్, మధు రెడ్డి, తేజావత్ రమేష్, బానోత్ బన్సీ లాల్, బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 23, ప్రజాజ్యోతి:**





పాఠశాలల పునః ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించే విధంగా త్వరితగతిన తయ్యారి చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఏకరూప దుస్తుల తయారీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్టి, ఎస్సీ, మైనార్టీ గురుకులాలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందజేతకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 63399 విద్యార్థులు ఉండగా 126677 మీటర్ల క్లాత్ అవసరం ఉండగా ఈనెల 20వ తేదీన 1,16.167 మీటర్లు జిల్లా కేంద్రానికి చేరుకున్నది అని, ఇంకా 10,510 మీటర్ల క్లాత్ రావలసి ఉన్నదని తెలిపారు. జిల్లా కేంద్రాలకు చేరుకున్న క్లాత్ ను జిల్లా లోని 23 మండలాలకు పంపిణీ చేశామని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీకి గాను 93 మహిళా శక్తి కుట్టు బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల వారీగా కొలతలు తీసుకుని, మహిళా శక్తి కుట్టు కేంద్రాలకు తయారీకి అప్పచెప్పమన్నారు.

ప్రభుత్వం పాఠశాలల పిల్లలకు ఏకరూప దుస్తులు అందించటంతో పాటు, స్వయం సహాయక సంఘాల వారికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ఆచరిస్తుందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో అలసత్వం సహించేది లేదు టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల. అనంతరం జిల్లా లోని ఎంపిడిఓ, ఎంఈఓ, ఎంఎన్ఓ, ఏపిఎం లతో ఏకరూప దుస్తుల తయారీ పై జిల్లా కలెక్టర్ ప్రియాంక అల టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఇప్పటివరకు తయారైన దుస్తులు వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దుస్తుల తయ్యారి నత్త నడకన సాగడం పై అసహనం వ్యక్తం చేసారు. దుస్తుల తయారీలో అలసత్వం సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. దుస్తుల తయ్యారి త్వరిత గతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాల ప్రారంభం నాటికీ విద్యార్థులు అందరికి దుస్తులు అందించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా తయ్యారి చేపట్టాలి అని, అవసరం ఐన చోట టైలర్ లను పెంచాలని ఆదేశించారు. రానున్న పది రోజుల్లో దుస్తుల తయ్యారి పూర్తిచేయ్యాలని, దానికి అనుగుణంగా రోజుకు ఎన్ని దుస్తులు తయ్యారి చెయ్యాలి అనే ప్రణాళికలు రూపొందించుకొవాలని అధికారులకు సూచించారు. ప్రతి రోజు ఎన్ని దుస్తులు తయ్యారి పూర్తి అయినవి నివేదికలు అందించాలని అధికారులని ఆదేశించారు. తయ్యారి పూర్తి ఐన దుస్తులు పాఠశాలలకు అందించా లన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ విద్యా చందన, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, రుణాలు సకాలంలో అందించాలి

**టేకులపల్లి, మే 23, ప్రజాజ్యోతి:**



ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సకాలంలో అందించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణాలను ఏకకాలంలో పూర్తి చేసి రుణాన్ని మాఫీ చేయాలని, నూతన రుణాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దేశానికి వెన్నెముకైన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ పనులు చేయుటకు రైతాంగం సిద్ధమవుతున్నారని, ప్రభుత్వం రైతన్నకి అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడం నకిలీ విత్తనాలు పంపిణీ చేయడం లాంటి చర్యలు తో రైతన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీతో పాటు వ్యవసాయ ఉత్పత్తులు, పరికరాలు, ట్రాక్టర్లు సబ్సిడీపై రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి డి వీర బ్రహ్మాచారి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ డివిజన్ నాయకులు జరపుల సుందర్, కుక్కముడి ప్రసాద్, టి. బాలు, గల్క, బద్రం, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, మే 23, ప్రజాజ్యోతి:**

మండలంలోని నాగుపల్లి గ్రామంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క - సారలమ్మని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మే 23, ప్రజాజ్యోతి:**

మండలం పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క – సారలమ్మ తిరునాళ్ళ మహెూత్సవ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటి పోతు రాజు, ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీను, గాజుబియిన ఏసు, యార్లగడ్డ శ్రీను, మల్లేష్, రాజు, నాగు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.